# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక



తీన్మార్ మెల్కోల్పు
తీన్మార్ తెలుగు దిన పత్రిక
తలపెట్టిన మెల్కోల్పు కార్యక్రమంలో
భాగస్వామ్యులు కావాలని అనుకునే వారు
రచనలు, కవితలు & వ్యాసాలు
-: ఈ క్రింది మెయిల్ కి పంపించగలరు :-
teenmaardesk@gmail.com



ములుగు | సంపుటి: 04 | సంచిక: 256 | పేజీలు : 8 | సోమవారం 23 మార్చి 2026 | వెల : 5-00

Published rom Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad




## కల్తీ మాఫియాపై
# ఉక్కుపాదం

- రంగంలోకి ఫుడ్ అడల్టరేషన్ సర్వేలన్స్ టీమ్
- వరుస దాడులు - భారీగా పట్టుబడ్డ కల్తీ నిల్వలు
- 3000 కిలోల పన్నీర్, 800 కిలోల కుళ్లిన చికెన్ సీజ్
- ప్రభుత్వ వైఖరిపై కల్వకుంట్ల కవిత గళం
- ప్రతిపక్షాల ఒత్తిడితో దిగివచ్చిన సర్కార్

**తెలంగాణ బ్యూరో, మార్చి 22 (తీన్మార్ న్యూస్):**
తెలంగాణలో గత కొంతకాలంగా వెలుగులోకి వస్తున్న ఆహార కల్తీ వ్యవహారాలు సామాన్య ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ఇంకా హైదరాబాద్ మహానగరంలో పరిస్థితి ఇంకా దారుణంగా ఉంది. ఈ నేపథ్యంలో కల్తీ మాఫియా గుట్టు రట్టు చేసేందుకు హైదరాబాద్ పోలీసులు హైదరాబాద్ ఫుడ్ అడల్టరేషన్ సర్వేలన్స్ టీం పేరుతో ఓ ప్రత్యేక విభాగాన్ని ప్రారంభించారు. గత కొన్ని రోజులుగా హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో జరిగిన దాడుల్లో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. ఖైరతాబాద్‌లో దాదాపు 3000 కిలోల కల్తీ పన్నీర్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పార్సీగుట్టలో అనారోగ్యకరమైన వాతావరణంలో నిల్వ ఉంచిన 800 కిలోల పాడైపోయిన చికెన్‌ను - మిగతా2లో








## బిల్డింగ్ రూల్స్‌లో
# కీలక మార్పులు

**టీడీఆర్ వినియోగంపై కొత్త గైడ్‌లైన్స్**

**21 మీటర్ల ఎత్తు దాటితే హైరైజ్**

**రోడ్డు వెడల్పును బట్టి అదనపు అంతస్తులు**

**హైదరాబాద్, మార్చి 22 (తీన్మార్ న్యూస్)**
తెలంగాణ రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగాన్ని క్రమబద్ధీకరించే దిశగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. భవన నిర్మాణ నిబంధనలలో విప్లవాత్మక మార్పులు చేస్తూ, ముఖ్యంగా టీడీఆర్ వినియోగంపై ప్రభుత్వం కొత్త మార్గదర్శకాలను జారీ చేసింది. పెరుగుతున్న పట్టణీకరణకు అనుగుణంగా భవనాల ఎత్తు, అదనపు అంతస్తుల అనుమతులపై స్పష్టతనిస్తూ ఉత్తర్వులు విడుదలయ్యాయి. హైరైజ్ భవనాల గుర్తింపు – - మిగతా2లో



## ఇంధన సంక్షోభంపై
# ప్రధాని సమీక్ష

**ఆటంకం లేని దిగుమతులకు అధికారులకు ఆదేశాలు**

**న్యూ ఢిల్లీ, మార్చి 22 (తీన్మార్ న్యూస్):**
పశ్చిమాసియాలో ముదురుతున్న యుద్ధ మేఘాలు ప్రపంచ దేశాలను కలవరపెడుతున్నాయి. ఈ యుద్ధం కారణంగా భారత్‌లో ఇంధన కొరత ఏర్పడకుండా ముందస్తు చర్యలపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దృష్టి సారించారు. ఆదివారం ఢిల్లీ వేదికగా - మిగతా2లో

## బాసర ట్రిపుల్ ఐటీలో
# ఉద్రిక్తత



- నిరవధిక సెలవులు ప్రకటిస్తూ యాజమాన్యం నిర్ణయం
- శాంతిభద్రతల దృష్ట్యా క్యాంపస్ ఖాళీ చేయాలని ఆదేశం
- డిమాండ్ల పరిష్కారం కోసం సిబ్బంది పోరు
- హామీ ఇచ్చిన ఇన్‌చార్జి వీసీ



## మీకో దండం..
# మీ పార్టీకో దండం

**కాంగ్రెస్‌కు జీవన్ రెడ్డి గుడ్ బై.. 40 ఏళ్ల అనుబంధానికి తెర**

**మార్చి 25న అధికారికంగా రాజీనామా**

**జగిత్యాల, మార్చి 22 (తీన్మార్ న్యూస్):**
కాంగ్రెస్‌తో సుదీర్ఘ ప్రయాణానికి జీవన్ రెడ్డి గుడ్ బై చెప్పారు. ఈ నెల 25వ తేదీన కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నానని ప్రకటించారు. ఈ మేరకు పార్టీని వీడటానికి గల కారణాలపై లేఖను విడుదల చేశారు. గత 20 నెలలుగా మానసిక క్షోభను అనుభవిస్తున్నానని జీవన్ రెడ్డి తెలిపారు. అవమానాలు భరిస్తూ కాంగ్రెస్‌లో ఉండలేనని స్పష్టం చేశారు. నాలుగు దశాబ్దాలకు పైగా నాతో కలిసి ప్రయాణం చేసిన రాజకీయ సహచరులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, - మిగతా2లో

## పేదల ఇళ్ల కూల్చివేతను
# సహించం

**మూసీ పునరుజ్జీవానికి వ్యతిరేకం కాదు**

**బీజేపీ నేత రామచంద్రరావు**



## తెలంగాణలో
# ఆయిల్ పామ్ విప్లవం



- నర్మెట్టలో ఫ్యాక్టరీని ప్రారంభించిన సీఎం
- గంటకు 120 టన్నుల గెలల ప్రాసెసింగ్
- రైతులకు పెరగనున్న ఆదాయం

# సైబర్ మోసానికి గురయ్యారా?




- ఆ మొదటి 3 గంటలే గోల్డెన్ అవర్
- వెంటనే 1930కి కాల్ చేయండి
- అనుమానాస్పద లింక్‌లపై అప్రమత్తత అవసరం

**న్యూ ఢిల్లీ, మార్చి 22 (తీన్మార్ న్యూస్):**
సైబర్ నేరగాళ్ల మాయాజాలంలో చిక్కుకుని మోసపోయిన బాధితులకు కేంద్ర ప్రభుత్వం, నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ (×4జ), పోలీసులు కీలక సూచనలు చేసారు. సైబర్ నేరగాళ్లు మీ ఖాతా నుండి డబ్బు దొంగిలించిన మొదటి 3 గంటల సమయాన్ని 'గోల్డెన్ అవర్' అని, ఈ సమయంలోపు స్పందించి సైబర్ క్రైమ్ కు ఫిర్యాదు చేస్త ఆ డబ్బు వేరే ఖాతాలకు బదిలీ అవ్వకుండా నిరోధించే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. దీని కోసం వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేసి, బ్యాంకు వివరాలు తెలపాలని అన్నారు. ఇది దేశం అంతటా 24/7 అందుబాటులో ఉండే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్. ఇక్కడ తెలుగుతో పాటు హిందీ, - మిగతా2లో



## సిద్దిపేటలో గెలిచిన ఎమ్మెల్యేను
# "మంత్రిని చేస్తా"

**హరీశ్ రావు ఇలాకాలో సవాల్.. 2029లోనూ మాదే అధికారం**

**సీఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం**

